## ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి

## ఓపెన్ యాక్సెస్ వ్యవహారముల కొరకు సర్దుబాటు మరియు పరిష్కార నియమావళి

## 2006 లో 2వ నిబంధన

**(ఆంధ్రప్రదేశ్ అసాధారణ రాజపత్రం రెండవ భాగంలో ది.11.08.2006 న ప్రచురించబడినది)**

**ఉపోద్ఘాతము:**

కేంద్ర విద్యుత్ చట్టము, 2003 లోని 42 (2) పరిచ్ఛేధపు నిబంధనల ప్రకారం మండలి, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఓపెన్ యాక్సెస్ నిబంధనలు మరియు షరతులు) నిబంధన, 2005 (2005 లో 2వ నిబంధన)ను ప్రకటించింది. ఇది ది.01.07.2005 నుండి అమలులోనికి వచ్చినది. ఆ నిబంధనలోని ఖండము 19.4 ప్రకారం విద్యుత్ మరియు డిమాండు యొక్క సర్దుబాటు మరియు పరిష్కారము, మండలిచే ఆమోదించబడే సర్దుబాటు మరియు పరిష్కార నియమావళి ప్రకారం జరగాలి. మండలి కూడా రాష్ట్ర స్థాయిలో ఏ.బి.టి. విధానాన్ని ప్రవేశపెట్టాలనే ఆసక్తిని వ్యక్తపరుస్తున్నది. ఏ.బి.టి. ప్రకారం రాష్ట్ర స్థాయిలో సమగ్ర పరిష్కార వ్యవస్థను ఖరారు చేయుటకు ముందు, 15 నిమిషాల అవధులు మరియు నెలవారీ అతిక్రమణల పరిష్కార ప్రాతిపదికపై విద్యుత్ వీలింగు కాలక్రమ పట్టికను రోజువారీగా రూపొందిస్తూ ఒక సర్దుబాటు మరియు పరిష్కార నియమావళిని నిర్దేశించడం సముచితమని మండలి భావించింది. తదనుసారంగా మండలి, ముసాయిదా నిబంధనను తయారుచేసి దానిని ఆంధ్రప్రదేశ్ రాజపత్రములో ది.06.08.2005 న ప్రచురించింది. లబ్దిదారుల నుండి, ప్రజానీకం నుండి సలహాలనూ/సూచనలనూ కోరుతూ పత్రికా ప్రకటనను జారీ చేయడమైనది. దానిని మండలి వెబ్‌సైటులో కూడా ఉంచడమైనది. ప్రసారణ అనుమతిదారులు మరియు పంపిణీ అనుమతిదారులతో సహా 36 మంది వ్యక్తులు/సంస్థల నుండి వ్రాత పూర్వకంగా సలహాలు/సూచనలూ అందినవి. మండలి, ఈ సలహాలనూ, సూచనలనూ అన్నింటినీ పరిశీలించి, సముచితమని భావించిన మార్పులు చేసి నిబంధనను ఖరారు చేయడమైనది.

కేంద్ర విద్యుత్ చట్టము, 2003 (2003 లో 36వ చట్టము) లోని 42 (2), 66, 94 (2) మరియు 181వ పరిచ్ఛేధముల ద్వారా లభించిన అధికారములను మరియు ఈ విషయంలో వీలు కలిగించే అన్ని అధికారములనూ వినియోగిస్తూ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఈ నిబంధనను జారీ చేయడమైనది:

### ప్రధాన నిబంధన 2/2006 కు మొదటి సవరణ నిబంధన 1/2013

(ఈ నిబంధన 02.05.2013 నుండి అమలులోనికి వచ్చినది)

**ఉపోద్ఘాతము:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని అనుమతిదారులకు మరియు రాష్ట్రం లోపలి ఓపెన్ యాక్సెస్ వినియోగదారులకు మార్గదర్శకాల విషయంలోనూ, విద్యుత్ ఉత్పాదకుల కొరకు ప్రవేశ స్థానము మరియు నిష్క్రమణ స్థానముల వద్ద ఓపెన్ యాక్సెస్ వ్యవహారములు, మీటరు రీడింగులు, ఎనర్జీ లెక్కింపు మరియు పరిష్కారముల విషయంలోనూ మరియు మిని-హైడల్ మరియు పవన

ఉత్పాదకులు మొదలగు వాటి కొరకు బ్యాంకింగు షరతుల విషయంలోనూ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి నిబంధన 2/2006 ను ది.11.08.2006 ఆంధ్రప్రదేశ్ అసాధారణ రాజపత్రములో ప్రకటించడమైనది.

ఈ ప్రధాన నిబంధనలో పునరుత్పాదక విద్యుత్ వనరుగా సౌర విద్యుత్తును చేర్చలేదు. సౌర విద్యుత్ సామర్థ్యము మరియు ఓపెన్ యాక్సెస్ వ్యవహారములలో సమగ్ర అభివృద్ధికి వీలు కలిగించే విధంగా సౌర విద్యుత్ కొరకు ఓపెన్ యాక్సెస్ వినియోగదారుల విషయంలో పునరుత్పాదక విద్యుత్ కొనుగోలు బాధ్యత (ఆర్.పి.పి.ఓ.) ను పాటించుట కొరకు సౌర విద్యుత్తును ఒక పునరుత్పాదక విద్యుత్ వనరుగా చేర్చుట అవసరమని మండలి భావించింది.

ప్రతిపాదిత ముసాయిదా నిబంధనను ది.19.12.2012 న ఏ.పి.ఇ.ఆర్.సి. యొక్క అధికారిక వెబ్‌సైటులో ప్రకటించడమైనది. దీనిపై ఆసక్తి గల వ్యక్తులు/లబ్ధిదారుల నుండి 09.01.2013 లోగా సలహాలు/సూచనలూ కోరడమైనది. గడువు తేదీ లోపల 10 సలహాలు/సూచనలూ అందినవి. మండలి ఆ సలహాలు/సూచలను పరిశీలించి సవరణ నిబంధనను ఖరారు చేయుటలో వాటిని పరిగణన లోనికి తీసుకొనడమైనది.

కేంద్ర విద్యుత్ చట్టము, 2003 లోని 42 (2), 66, 94 (2) మరియు 181 వ పరిచ్ఛేధముల ద్వారా లభించిన అధికారములను మరియు ఈ విషయంలో వీలు కలిగించే అన్ని ఇతర అధికారములను వినియోగిస్తూ మండలి, సౌర విద్యుత్తును ఒక పునరుత్పాదక విద్యుత్ వనరుగా చేరుస్తూ ప్రధాన నిబంధన 2/2006కు మొదటి సవరణ నిబంధన 1/2013 ను జారీచేయడమైనది.

## ప్రధాన నిబంధన 2/2006 కు రెండవ సవరణ నిబంధన 2/2014

(ఈ నిబంధన ఏప్రియల్ 1, 2014 నుండి అమలులోనికి వచ్చినది)

**ఉపోద్ఘాతము:**

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఇందులో ఇక ముందు "మండలి" అని పేర్కొనబడును) ఆంధ్రప్రదేశ్ అసాధారణ రాజపత్రములో 11.08.2006వ తేదీన ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (సర్దుబాటు మరియు పరిష్కార నియమావళి) నిబంధన, 2006 (2006 లో 2వ నిబంధన) ప్రధాన నిబంధనను ప్రకటించినది.

సదరు ప్రధాన నిబంధనలో, ఓ.ఏ. వ్యవహారముల షెడ్యూలింగు, మీటరు రీడింగులు, ప్రవేశ మరియు నిష్క్రమణ స్థానముల వద్ద ఎనర్జీని లెక్కించుట మరియు పరిష్కారము, మిని-హైడలు & పవన విద్యుత్ ఉత్పాదకుల కొరకు బ్యాంకింగు షరతులు మొదలగు విషయాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని అనుమతిదారులు మరియు రాష్ట్రం లోపలి ఓపెన్ యాక్సెస్ వాడకందారుల కొరకు మార్గదర్శకములు ఉన్నవి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రాష్ట్రంలో సౌర విద్యుత్తు ఉత్పాదనను అభివృద్ధి చేయుటకుగాను సౌర విద్యుత్ విధానము-2012 ను జి.ఓ.ఎమ్.ఎస్.నం.39, తేదీ 26.09.2012 మరియు దానికి సవరణను జి.ఓ.ఎమ్.ఎస్.నం.44, తేదీ 16.11.2012 ద్వారా జారీచేయడమైనది. సౌర

విద్యుత్ విధానము యొక్క ముఖ్య ఉద్దేశ్యము ఆర్థిక పరంగా తక్కువ ఖర్చుతో, పర్యావరణానికి హాని చేయని రీతిలో విద్యుత్తును ఉత్పాదన చేసి పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చటం.

ది.02.05.2013న ప్రకటించిన సవరణ నిబంధన 1/2013 ద్వారా ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (సర్దుబాటు మరియు పరిష్కార నియమావళి) నిబంధన, 2006 కు సవరణ చేసి, మండలి, పునరుత్పాదక విద్యుత్ వనరులలో సౌర విద్యుత్తును కూడా చేర్చింది.

పైన తెలిపిన జి.ఓ.ఎమ్.ఎస్.నం.39 & జి.ఓ.ఎమ్.ఎస్.నం.44 ల ద్వారా జారీ చేసిన సౌర విద్యుత్ విధానము సౌర విద్యుత్ ఉత్పాదకులకు చాలా సహాయకారిగా ఉంటుంది. దీని కొరకు ప్రధాన నిబంధనలో అవసరమైన సవరణలు చేయవలసి ఉంటుంది.

తదనుసారంగా, మండలి, ది.25.02.2014 న ఒక ముసాయిదా నిబంధనను ప్రచురించి దానిపై ఆసక్తి గల వ్యక్తులు/లబ్దిదారుల నుండి సలహాలు/సూచనలను కోరడమైనది. మండలి, ది.12.03.2014 న బహిరంగ విచారణను కూడా నిర్వహించింది.

అందిన సూచనలనూ, సలహాలనూ గౌరవిస్తూ, విద్యుత్ చట్టము, 2003 లోని 181వ పరిచ్ఛేధము 86 (1) (ఇ) మరియు 66వ పరిచ్ఛేధముల ద్వారా లభించిన అధికారములను మరియు ఈ విషయంలో వీలు కలిగించే అన్ని అధికారములను వినియోగిస్తూ మండలి, సదరు ప్రధాన నిబంధన 2/2006 కు రెండవ సవరణ నిబంధన 2/2014 ను జారీచేయడమైనది.

## ప్రధాన నిబంధన 2/2006 కు మూడవ సవరణ నిబంధన 2/2016

(ఈ నిబంధన జనవరి 8, 2016 నుండి అమలులోనికి వచ్చినది)

**ఉపోద్ఘాతము:**

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఇందులో ఇక ముందు "మండలి" అని పేర్కొనబడును). ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (సర్దుబాటు మరియు పరిష్కార నియమావళి) నిబంధన, 2006 (2006 లో 2వ నిబంధన) ను జారీచేసి ఆంధ్రప్రదేశ్ అసాధారణ రాజపత్రంలో 11.08.2006 తేదీన ప్రకటించడమైనది.

సదరు ప్రధాన నిబంధన నం.2/2006 లో, ఓపెన్ యాక్సెస్ వ్యవహారములు, మీటరు రీడింగులు, ప్రవేశ స్థానములు & నిష్క్రమణ స్థానముల వద్ద విద్యుత్తు లెక్కింపు మరియు పరిష్కారము, మిని హైడల్ మరియు పవన ప్రోజెక్టులు, మొదలగు విషయాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని అనుమతిదారులు మరియు రాష్ట్రం లోపలి ఓపెన్ యాక్సెస్ వినియోగదారుల కొరకు మార్గదర్శకములు ఉన్నవి. జి.ఓ.ఎమ్.ఎస్.నం.39, తేదీ 26.09.2012 లోనూ, దాని సవరణ జి.ఓ.ఎమ్.ఎస్.నం.44, తేదీ 16.11.2012 లోనూ జారీచేయబడిన సౌర విద్యుత్ విధానమునకు అనుగుణముగా ఉండుటకు గాను 2006 లోని రెండవ నిబంధన (2/2006), 2013 లోని 1వ నిబంధన ద్వారా మొదటిసారి సవరించబడి ది.02.05.2013న ప్రకటించబడినది. 2014 లోని 2వ నిబంధన ద్వారా రెండవసారి సవరించబడి, ది.01.04.2014న ప్రకటించబడినది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, తదితర విషయాలతోపాటుగా, విద్యుత్ భద్రత మరియు విద్యుత్తు అభివృద్ధి వంటి రెండు లక్ష్యాలను సాధించుటకుగాను, గతంలో ఉన్న సౌర విద్యుత్ విధానము, 2012 మరియు పవన విద్యుత్ విధానము, 2008 లకు బదులుగా, 12.02.2015 తేదీన జి.ఓ.ఎమ్.ఎస్.నం.8 లో కొత్త సౌర విద్యుత్ విధానము, 2015ను మరియు 13.02.2015 తేదీన జి.ఓ.ఎమ్.ఎస్.నం.9 లో కొత్త పవన విద్యుత్ విధానము, 2015ను జారీచేసినందుననూ;

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, తమ లేఖ నం.348/పవర్ II (2)/2015 తేదీ 09.03.2015 లో విద్యుత్ చట్టము, 2003 లో గల 108వ పరిచ్ఛేధములోని నిబంధనలను పేర్కొంటూ, ఆంధ్రప్రదేశ్ సౌర విద్యుత్ విధానము, 2015 మరియు ఆంధ్రప్రదేశ్ పవన విద్యుత్ విధానము, 2015 లను అనుసరించి వాటిని అమలు లోనికి తెచ్చుటకు గాను అవసరమైన నిబంధనలను/ఉత్తరువులను జారీ చేయవలసినదిగా ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలిని కోరినందుననూ;

పైన తెలిపిన విధానాలలో, ఇతర విషయాలతోపాటు, ఈ క్రింది అంశములు/కొలప్రమాణములకు సంబంధించి కొన్ని ప్రోత్సాహకములు ఉన్నవి. ఇవి మండలి పరిధిలోనికి వస్తున్నవి. ఈ విధానాలను అమలు పరచే కాలంలో, అనగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సౌర విద్యుత్ ప్రోజెక్టులకు సంబంధించి 12.02.2015 నుండి 11.02.2020 మధ్య కాలంలో మరియు పవన విద్యుత్ ప్రోజెక్టులకు సంబంధించి 13.02.2015 నుండి 12.02.2020 మధ్య కాలంలో ప్రారంభమైన సౌర మరియు పవన విద్యుత్ ప్రోజెక్టులకు సంబంధించిన ప్రస్తుత నిబంధనకు సవరణలు చేయవలసిన అవసరం ఉన్నది.

(ఏ) విద్యుత్తు బ్యాంకింగు:

పేరా 4 (సి), సౌర విద్యుత్ విధానము, 2015 మరియు పేరా 8 (సి), పవన విద్యుత్ విధానము, 2015: "ప్రోజెక్టు వాణిజ్య నిర్వహణ తేదీ నుండి గ్రిడ్‌కు అందించే విద్యుత్తును, భావింపబడు విద్యుత్ బ్యాంకింగుగా పరిగణించవలెను." "వినియోగించకుండా బ్యాంకుకు చేర్చిన విద్యుత్తును, సంబంధిత సంవత్సరానికి ఏ.పి.ఇ.ఆర్.సి. నిర్ధారించిన విధంగా సమీకరించిన విద్యుత్ కొనుగోలు ధరకు డిస్కమ్ (లు) ద్వారా భావించబడిన కొనుగోలుగా పరిగణించవలెను."

(బి) ఒప్పందపు డిమాండు:

పేరా 4 (జి), సౌర విద్యుత్ విధానము, 2015:

"షెడ్యూల్డు వినియోగదారులు, ప్రోజెక్టు ప్రారంభమైన తేదీ నుండి 5 సంవత్సరముల వరకూ ఒప్పందపు డిమాండులో తగ్గింపును వినియోగించుకొనవచ్చును. షెడ్యూల్డు వినియోగదారులు అనగా, ఏ.పి.ఇ.ఆర్.సి. చే జారీచేయబడి, ఎప్పటికప్పుడు సవరించబడిన విధంగా సర్దుబాటు మరియు పరిష్కార నియమావళిలో నిర్వచించబడిన అర్థమునే కలిగి యుందురు. డిమాండు క్రెడిటును, గంటలవారీగా బ్లాకు వ్యవధులలో సగటు సౌర విద్యుత్ వినియోగము ఆధారముగా లెక్కించవలెను. ఈ క్రింద ఉదాహరణ ఇవ్వబడినది:

* నెలలో సౌర విద్యుత్ వినియోగము = 1000

* గంటల వారీగా నెలలో బ్లాకు వ్యవధులు (గంటలు) = 24 × 30 = 720

* వర్తించే డిమాండు క్రెడిటు = 1000 = 1.38 (కి.వా.) "
720

తదనుసారంగా, మండలి, ముసాయిదా నిబంధనను తమ వెబ్‌సైటులో ది.27.08.2015న ప్రచురించి లబ్దిదారుల నుండి/ఆసక్తి గల వ్యక్తుల నుండి వారి సూచనలు/అభిప్రాయములు/సలహాలను ఆహ్వానించడమైనది. మండలి, ది.19.12.2015 న బహిరంగ విచారణను కూడా నిర్వహించడమైనది.

బహిరంగ విచారణలోను, మండలికి అందిన వ్రాతపూర్వకమైన అభిప్రాయముల ద్వారాను, సౌర మరియు పవన విద్యుత్ అభివృద్ధిదారుల నుండి మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నుండి, ఆంధ్రప్రదేశ్ సౌర మరియు పవన విద్యుత్ విధానములు జారీ అయిన తేదీల నుండి వర్తించే విధంగా కొత్త నిబంధనను తయారు చేయవలెనని అనేక అభ్యర్ధనలు అందినవి.

అందిన సూచనలు/అభిప్రాయములు/సలహాలను మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన అభ్యర్ధననూ దృష్టి యందుంచుకొని కేంద్ర విద్యుత్ చట్టము, 2003 (2003 లోని 36వ కేంద్ర చట్టము) లోని 39 (2) (డి) (ii); 40 (సి) (ii); 42 (2); 42 (3); 42 (4); 86 (1) (ఇ) మరియు 181 (1) పరిచ్ఛేధముల ద్వారా లభించిన అధికారములను మరియు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్కరణ చట్టము, 1998 (1998 లోని 30వ రాష్ట్ర చట్టము), ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టము, 2014 (2014 లోని 6వ కేంద్ర చట్టము)ల ద్వారా లభించిన అధికారములతో సహా, ఈ విషయములో తమకు వీలు కలిగించే అన్ని అధికారములను వినియోగిస్తూ, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి, ప్రధాన నిబంధనకు, అనగా, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (సర్దుబాటు మరియు పరిష్కార నియమావళి) నిబంధన, 2006 (2006 లో 2వ నిబంధన) కు ఈ క్రింది సవరణలను జారీచేయడమైనది:--

## ప్రధాన నిబంధన 2/2006

(ఈ నిబంధన 01.12.2006 నుండి అమలులోనికి వచ్చినది)

(ఈ నిబంధనలో సవరణ నిబంధనలన్నింటినీ పొందుపరచడమైనది)

1. **సంగ్రహ నామము, ప్రారంభము, అర్థాన్వయము:**

(ఏ) ఈ నిబంధనను ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (సర్దుబాటు మరియు పరిష్కార నియమావళి) నిబంధన, 2006 అని పేర్కొనవచ్చును.

(బి) ఈ నిబంధన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటికి వర్తించును.

(సి) ఈ నిబంధన ది.01.12.2006న అమలులోనికి వచ్చును.

2. **నిర్వచనములు:**

ఈ నిబంధనలో సందర్భమును బట్టి వేరే అర్థము ఉన్ననే తప్ప:--

(ఏ) "చట్టము" అనగా కేంద్ర విద్యుత్ చట్టము, 2003 (2003 లో 36వ చట్టము) అని అర్థము;

(బి) "ఏ.పి.ఇ.ఆర్.సి." లేక "మండలి" అనగా ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి అని అర్థము;

(సి) "బిల్లింగు నెల" అనగా ఓపెన్ యాక్సెస్ ఒప్పందములో తెలిపిన విధంగా రెండు వరుస మీటరు రీడింగు తేదీల మధ్య సమయము అని అర్థము;

**(సి) (2) "బ్యాంకింగు" అనగా బిల్లింగు నెలలో మూడు పునరుత్పాదక వనరులలో అనగా, పవన, సౌర మరియు మిని హైడల్‌లో ఏ వనరు నుండి అయిననూ ఉత్పత్తి అయిన విద్యుత్తులో వినియోగించని భాగమును ప్రత్యేక ఖాతాలో ఉంచి, ఆ విధంగా జమ అయిన విద్యుత్తును ఈ నిబంధనలోని అనుబంధము-3 లో తెలిపిన షరతుల ప్రకారం వ్యవహరించుటకు వీలు కల్పించే సౌకర్యము అని అర్థము;)

(డి) "పంపిణీ అనుమతిదారుడు" లేక "డిస్కమ్" అనగా తన సరఫరా ప్రాంతములో వినియోగదారులకు విద్యుత్ సరఫరా కొరకు పంపిణీ వ్యవస్థను నిర్వహించి నడుపుటకు అధికారము పొందిన అనుమతిదారుడు అని అర్థము;

(ఇ) "నష్టములు" అనగా ఏకైక వ్యవస్థగా ఇ.హెచ్.టి. వ్యవస్థ కొరకు శాతములో తెలుపబడిన విద్యుత్తు నష్టములు మరియు ఇతర ఓల్టేజి స్థాయిల విషయంలో, మండలి యొక్క సంబంధిత ట్యారిఫ్ ఉత్తరువులో శాతములో తెలిపిన నష్టములు లేక ఈ నిబంధనలో తెలిపిన వాస్తవ స్థాయిలలో విద్యుత్ నష్టములు అని అర్థము.

**వివరణ:**

(i) ఒకరి కంటే ఎక్కువ పంపిణీ అనుమతిదారుల పంపిణీ వ్యవస్థ ద్వారా విద్యుత్ వీలింగు చేయబడిన యెడల లేక ప్రవేశ/విడుదల స్థానము ఇ.హెచ్.టి. వ్యవస్థకు సంధానము చేయబడిన యెడల, ఎవరి సరఫరా ప్రాంతములో అట్టి ప్రవేశ/నిష్క్రమణ స్థానము (ఏది తక్కువ అయితే అది) ఉన్నదో అట్టి పంపిణీ అనుమతిదారు యొక్క ఓల్టేజి స్థాయి వరకూ ప్రసారణ నష్టము మరియు పంపిణీ నష్టము కూడా ఈ నష్టములలో చేరియుండును.

(ii) ప్రవేశ మరియు నిష్క్రమణ స్థానములు అదే పంపిణీ అనుమతిదారుని యొక్క పంపిణీ వ్యవస్థ (33 కె.వి. మరియు అంతకు లోపు) లోపల ఉన్న యెడల, సంబంధిత నిష్క్రమణ లేక ప్రవేశ స్థానము (ల) వద్ద, ఏది తక్కువ అయితే అది, ఉన్న ఓల్టేజి స్థాయి వరకూ పంపిణీ అనుమతిదారుని యొక్క పంపిణీ నష్టము మాత్రమే నష్టాలలో చేరియుండును.

(ఎఫ్) "షెడ్యూల్డు వినియోగదారుడు" అనగా పంపిణీ అనుమతిదారుని యొక్క సరఫరా

ప్రాంతములో ఉండి పంపిణీ అనుమతిదారునితో సరఫరా ఒప్పందమును కలిగి యుండి, ఓపెన్ యాక్సెస్ నిబంధన క్రింద పంపిణీ అనుమతిదారునితో కాకుండా ఇతర వ్యక్తితో సరఫరా ఒప్పందమును కలిగిన వినియోగదారుడు అని అర్థము. ఇందులో తన క్యాప్టివ్ ఉత్పాదక ప్లాంటు నుండి తాను స్వంతమునకు వినియోగించు చోటికి విద్యుత్తును తరలించుట కొరకు వీలింగు సౌకర్యమును వినియోగించుకొను వినియోగదారుడు కూడా చేరి యుండును;

(జి) "వ్యవధి బ్లాకు" అనగా నిర్దేశించబడిన విధంగా విద్యుత్తు మీటర్ల ద్వారా ప్రతి 15 నిమిషములకు విద్యుత్ కొల ప్రమాణములను మరియు పరిమాణములను నమోదు చేయు వ్యవధి అని అర్థము. రోజులో మొదటి వ్యవధి 00.00 గంటలకు మొదలగును;

(హెచ్) "ఓపెన్ యాక్సెస్ ఒప్పందము" అనగా ప్రసారణ/లేక పంపిణీ అనుమతిదారులకు మరియు ఓపెన్ యాక్సెస్ నిబంధన యొక్క 12వ ఖండము ప్రకారం ఓపెన్ యాక్సెస్ సౌకర్యమును వినియోగించుకొను వ్యక్తులకు మధ్య కుదుర్చుకొన్న ఒప్పందము అని అర్థము;

(ఐ) "ఓపెన్ యాక్సెస్ వినియోగదారుడు" లేక "ఓ.ఏ. వినియోగదారుడు" అనగా వినియోగదారుడు తాను ఉన్న సరఫరా ప్రాంతము యొక్క పంపిణీ అనుమతిదారుతో సరఫరా ఒప్పందము లేకుండా పంపిణీ అనుమతిదారుడు కాని ఇతర వ్యక్తి నుండి ఓపెన్ యాక్సెస్ నిబంధన క్రింద విద్యుత్ సరఫరాను పొందుతున్న లేక పొందదలచిన వినియోగదారుడు అని అర్థము. ఇందులో తన ఆవరణలో ఉన్న సరఫరా ప్రాంతము యొక్క పంపిణీ అనుమతిదారునితో సరఫరా ఒప్పందము లేకుండా తన క్యాప్టివ్ ఉత్పాదన ప్లాంటు నుండి తాను స్వంతమునకు వినియోగించుకొను చోటికి విద్యుత్తును తరలించుటకు వీలింగు సౌకర్యమును వినియోగించుకొను వినియోగదారుడు కూడ చేరి యుండును;

(జె) "ఓపెన్ యాక్సెస్ నిబంధన" అనగా ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఓపెన్ యాక్సెస్ కొరకు నిబంధనలు మరియు షరతులు) నిబంధన, 2005 (2005 లోని 2వ నిబంధన) అని అర్థము;

(కె) "ఓపెన్ యాక్సెస్ ఉత్పాదకుడు" అనగా ఓపెన్ యాక్సెస్ నిబంధన క్రింద షెడ్యూల్డు వినియోగదారు లేక ఓ.ఏ. వినియోగదారుకు విద్యుత్ సరఫరా కొరకు రాష్ట్రంలోని అనుమతిదారుల యొక్క ప్రసారణ వ్యవస్థను మరియు/లేక పంపిణీ వ్యవస్థను వినియోగించు లేక వినియోగించదలచిన ఉత్పాదక కంపెనీ అని అర్థము;

(ఎల్) 'రాష్ట్రము" అనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము అని అర్థము;

(ఎమ్) "వీలింగు కాల పట్టిక" అనగా ఈ నిబంధనలోని ఖండము 4 మరియు ఖండము

6 లను అనుసరించి ఎస్.ఎల్.డి.సి.కి షెడ్యూల్డు వినియోగదారు, ఓ.ఏ. వినియోగదారుడు లేక ఓ.ఏ. ఉత్పాదకుడు 15 నిమిషముల వ్యవధి కొరకు ఏర్పాటుచేసిన కాల పట్టిక అని అర్థము;

(ఎన్) ఈ నిబంధనలో ఉపయోగించబడిన పదములు మరియు పదబంధములు ఇందులో నిర్వచించబడనప్పటికీ, ఓపెన్ యాక్సెస్ నిబంధనలో నిర్వచించబడినట్లయితే ఓపెన్ యాక్సెస్ నిబంధనలో వాటికి ఉన్న అర్థమునే కలిగియుండును మరియు ఓపెన్ యాక్సెస్ నిబంధనలో కూడా నిర్వచించబడని పదములు, పదబంధములు, చట్టములో నిర్వచించబడినట్లయితే చట్టములో వాటికి ఉన్న అర్థములనే కలిగి యుండును.

3. **వర్తింపు పరిధి:**

ఈ నిబంధనలో రూపొందించిన సర్దుబాటు మరియు పరిష్కార నియమావళి, ఓపెన్ యాక్సెస్ ఉత్పాదకులకు, షెడ్యూల్డు వినియోగదారులకు మరియు ఓ.ఏ. వినియోగదారులకు వర్తించును.

4. **కార్యక్రమ వివరణ:**

4.1 ప్రతి ఓపెన్ యాక్సెస్ ఉత్పాదకుడు, షెడ్యూల్డు వినియోగదారుడు మరియు ఓ.ఏ. వినియోగదారుడు, అనుబంధము-1 (ఏ) లో తెలిపిన స్వరూపములో వీలింగు కాలపట్టికను ఎస్.ఎల్.డి.సి./డిస్కమ్‌కు అందించవలెను. ఈ కాలపట్టికను రోజువారీ ప్రాతిపదికపై రోజులో ప్రతి 15 నిమిషముల వ్యవధికి నిర్ణయించబడిన వీలింగు ఎనర్జీ కొరకు మొదటి వ్యవధి ప్రారంభమగుటకు ముందు రోజు ఉదయం 10 గంటలకు అందించవలెను. ఈ కాలపట్టిక ప్రతిని రాష్ట్ర ప్రసారణ సంస్థకు మరియు సంబంధిత డిస్కమ్‌కు కూడా అందజేయవలెను:

అయితే, వేరువేరు ప్రదేశాలలో ఉన్న ఇంటర్ ఫేస్ పాయింట్లతో (ప్రతి పాయింటు వద్ద ప్రత్యేక మీటరింగుతో) ఒకటి కంటే ఎక్కువ ఉత్పాదక స్టేషన్ల నుండి విద్యుత్తును వీలింగు చేయగోరు ఓపెన్ యాక్సెస్ ఉత్పాదకుడు, షెడ్యూల్డు వినియోగదారుడు మరియు ఓ.ఏ. వినియోగదారుడు ప్రతి ఉత్పాదక స్టేషను యొక్క ప్రవేశ స్థానము కొరకు ప్రత్యేక వీలింగు కాలపట్టికను ఏర్పాటుచేయవలెను:

*(అంతేకాక, పవన ఆధారిత, సౌర ఆధారిత లేక మిని-హైడల్ ఓపెన్ యాక్సెస్ ఉత్పాదకులు రోజు వారీ వీలింగు కాలపట్టికను ఏర్పాటు చేయవలసిన అవసరంలేదు. వారు వాస్తవంగా పంపిన విద్యుత్తును షెడ్యూల్డు ఎనర్జీగా భావించవలెను.)

4.2 ఒకరి కంటే మించిన షెడ్యూల్డు / ఓ.ఏ. వినియోగదారులకు లేక ఒకరి కంటే మించిన ఓ.ఏ. ఉత్పాదకుల నుండి సరఫరాను పొందుతున్న షెడ్యూల్డు/ఓ.ఏ.

వినియోగదారునికి సరఫరా చేయుచున్న ఓ.ఏ. ఉత్పాదకులు, షెడ్యూల్డు/ఓ.ఏ. వినియోగదారుల మధ్య వాస్తవ ఉత్పాదనను వారివారి మధ్య కేటాయించే ఉత్తరువును లేక సందర్భానుసారంగా, ఓ.ఏ. ఉత్పాదకుల మధ్య వాస్తవ వినియోగమును వారివారి మధ్య కేటాయించే ఉత్తరువును ఎస్.ఎల్.డి.సి./డిస్కమ్ (రోజువారీ కాలపట్టికతో పాటుగా) కు అందజేయవలెను. ఆ విధంగా ఉత్పాదన/వినియోగము కేటాయింపు ఉత్తరువును ఎస్.ఎల్.డి.సి./డిస్కమ్‌కు అందజేయుటను దీనితో కూడియున్న అందరి సమ్మతితో చేసినట్లుగా భావించవలెను మరియు దీనికి ఓ.ఏ. ఉత్పాదకులు, షెడ్యూల్డు వినియోగదారులు మరియు ఓ.ఏ. వినియోగదారులు అందరూ బాధ్యులై యుందురు.

4.3 ఖండము 4.1 ప్రకారం వీలింగు కాలపట్టికను సమర్పించని సందర్భంలో, ఎస్.ఎల్.డి.సి./డిస్కమ్ వద్ద అందుబాటులో ఉన్న తాజా వీలింగు కాలపట్టికను అమలు అవుతున్న వీలింగు కాలపట్టికగా భావించవలెను.

4.4 రాష్ట్ర గ్రిడ్ కోడులో తెలిపిన సమయముల ప్రకారం వర్తింపదగిన చోట, సంబంధించిన వారందరికీ వినియోగ/ఉత్పాదన సామర్థ్యముల కేటాయింపు ఉత్తరువుతో పాటుగా, అంతిమ రోజువారీ కాలపట్టికను ఎస్.ఎల్.డి.సి. అందజేయవలెను.

5. **ఓ.ఏ. ఉత్పాదకులు సామర్థ్యమును కేటాయించుట:**

5.1 ఏదేని ఒక సమయపు బ్లాకునకు సంబంధించి ఓ.ఏ. ఉత్పాదకుడు షెడ్యూల్డు వినియోగదారులకు మరియు ఓ.ఏ. వినియోగదారులకు చేసిన కేటాయింపుల సామర్థ్యము మొత్తము, అతడి ఉత్పాదన ప్లాంటు నుండి అందుబాటులో ఉన్న సామర్థ్యమునకు మించరాదు. ఈ సామర్థ్యము, స్థాపించిన సామర్థ్యము లేక ఒప్పందపు ఓపెన్ యాక్సెస్ సామర్థ్యము, ఇందులో ఏది తక్కువ అయితే దాని కంటే మించరాదు.

5.2 ఓ.ఏ. ఉత్పాదకుడు ప్రతి వినియోగదారునికి చెందిన విడుదల స్థానముల వద్ద కేటాయించిన సామర్థ్యమును డబ్ల్యులో అనుబంధము-1 (ఏ) లో తెలిపిన నమూనా రూపములో చూపవలెను. ఈ కేటాయింపు కొరకు మండలి యొక్క వర్తింపదగు ట్యారిఫ్ ఉత్తరువులో నిర్ణీతపరచిన నష్టాల స్థాయిలను వినియోగించవలెను. బిల్లింగు నెలలోని ఎనర్జీ అక్కౌంటును, వర్తింపదగు ట్యారిఫ్ ఉత్తరువులో మండలి నిర్ణీతపరచిన ప్రసారణ మరియు పంపిణీ నష్టాల ఆధారంగా ఖరారు చేయవలెను.

5.3 ఎస్.ఎల్.డి.సి./డిస్కమ్, విడుదల స్థానముల వద్ద కేటాయించిన సామర్థ్యమును సరిచూసి, ఏదేని తేడా ఉన్నట్లయితే, సరిచేయవలెను. ఎస్.ఎల్.డి.సి. చేసిన లెక్కింపులు అంతిమమై ఉండి అందరు వాటికి బద్ధులై యుండవలెను.

6. **వీలింగు కాలపట్టికను సవరించుట:**

వ్యవస్థలో ఏదేని నిరోధము ఏర్పడినప్పుడు, ఎస్.ఎల్.డి.సి./డిస్కమ్, ఓపెన్ యాక్సెస్ ఉత్పాదకుల, సందర్భానుసారంగా, షెడ్యూల్డు వినియోగదారుల మరియు/లేక ఓ.ఏ. వినియోగదారుల కాలపట్టికను గ్రిడ్ నియమావళి మరియు ఓపెన్ యాక్సెస్ నిబంధననుసరించి ఎప్పుడైనను సవరించవచ్చును మరియు వాటిని వారికి అందజేయవలెను. ఎస్.ఎల్.డి.సి. చేసిన సూచనలను పాటించుటను, సంబంధిత ఉత్పాదకుడు/వినియోగదారుడు కాలపట్టిక నుండి విభేదించినట్లుగా లెక్కించరాదు. అయితే, ఓపెన్ యాక్సెస్ ఉత్పాదకుడు, షెడ్యూల్డు వినియోగదారుడు లేక ఓ.ఏ. వినియోగదారుడు గాని ఒక రోజులో వీలింగు కాలపట్టికను సవరించుటకు హక్కు కలిగియుండడు.

7. **మీటరు రీడింగు, ఎనర్జీ లెక్కలు మరియు పరిష్కారము:**

7.1 ప్రసారణ వ్యవస్థకు సంధానము చేయబడిన ఓపెన్ యాక్సెస్ ఉత్పాదకులు, షెడ్యూల్డు వినియోగదారులు మరియు ఓ.ఏ. వినియోగదారులకు సంబంధించి, ఎస్.ఎల్.డి.సి. రాష్ట్ర ప్రసారణ సంస్థకు చెందిన విద్యుత్ బిల్లింగు కేంద్రము (ఇ.బి.సి.) యొక్క సహాయముతో నెలవారీ పద్దతిన ప్రతి బ్లాకుకు విద్యుత్ లెక్కించుటను చేపట్టవలెను. పంపిణీ వ్యవస్థకు సంధానము చేయబడిన ఓపెన్ యాక్సెస్ ఉత్పత్తిదారులు, షెడ్యూల్డు వినియోగదారులు మరియు ఓ.ఏ. వినియోగదారులకు సంబంధించి, విద్యుత్ లెక్కలకు మరియు పరిష్కారమునకు డిస్కమ్‌ల యొక్క సహకారముతో ఇ.బి.సి. బాధ్యత వహించవలెను

7.2 అట్టి లెక్కలు, ఎస్.టి.యు. డిస్కమ్‌లు మరియు ఉత్పాదకులతో కూడిన కమిటీచే పరిశీలించబడి సంతకము చేయబడవలెను:

అయితే, ఉత్పాదకుల విషయంలో, ఈ క్రింద తెలిపిన ప్రతి ఉత్పాదకుల తరగతి నుండి మండలి ఆమోదించిన ఒక ప్రతినిధి మాత్రమే కమిటీలో ఉండవలెను:

1) కేంద్ర ఉత్పాదక స్టేషన్లు (సి.జి.ఎస్.);

2) ఏపి జెన్కో;

3) స్వతంత్ర విద్యుత్తు ఉత్పత్తిదారులు (ఐ.పి.పి.లు);

*(4) సాంప్రదాయేతర విద్యుత్ (ఎన్.సి.ఇ.) అభివృద్ధిదారులు (బయోమాస్, మినీ హైడల్, హైడ్రో, పవన, సౌర మొదలగునవి)

5) క్యాప్టివ్ విద్యుత్ ప్లాంట్లు (సి.పి.పి.లు)

7.3 వీలింగు కాలపట్టికలో చూపిన విధంగా డిస్కమ్ తన సరఫరా ప్రాంతములోని ఓపెన్ యాక్సెస్ ఉత్పాదకులకు చెందిన అన్ని 33 కె.వి. ప్రవేశ స్థానముల వద్ద మరియు అన్ని నిష్క్రమణ స్థానముల వద్ద నెలవారీ మీటరు రీడింగులను తీసుకొనవలెను:

అయితే, పైన తెలిపిన సంబంధిత అనుమతిదారుడు మీటరు రీడింగు పరికరము (ఎమ్.ఆర్.ఐ.) ద్వారా గాని, లేక ఇతర విధముగా గాని ప్రతి బ్లాకుకు సంబంధించిన రీడింగులను వెలికి తీయవలెను మరియు వాటిని ఎస్.ఎల్.డి.సి.కి పంపవలెను. మీటరు రీడింగులను తీసుకొన్న వెంటనే, ఎవరి ఆవరణలో రీడింగులు తీసుకొనబడినవో అట్టి ఓపెన్ యాక్సెస్ ఉత్పాదకునికి, వినియోగదారునికి లేక అందుబాటులో ఉన్నట్లయితే అతని ప్రతినిధికి అందజేయవలెను.

మీటరు పరికరము చెడిపోయిన లేక ఎమ్.ఆర్.ఐ. డేటా అందుబాటులో లేని సందర్భములో విద్యుత్తు లెక్కలను ఖరారు చేయుటకుగాను మండలి ఆమోదించిన తగు విధమైన పద్ధతిని ఉపయోగించవలెను. ఈ నిబంధన జారీ అయిన నెల రోజుల లోపల అనుమతిదారులు ప్రతిపాదిత ప్రత్యామ్నాయ డేటా తయారీ పద్ధతిని మండలి ఆమోదము కొరకు సమర్పించవలెను.

7.4 ఎస్.ఎల్.డి.సి. ఇ.బి.సి. సహాయముతో బిల్లింగు నెలలోని ఓపెన్ యాక్సెస్ వ్యవహారముల విద్యుత్తు లెక్కలను ఖరారు చేయవలెను. ఇందులో నిర్దేశించిన కార్యవిధానము ప్రకారం, ఓపెన్ యాక్సెస్ ఉత్పాదకులు, షెడ్యూల్డు వినియోగదారులు మరియు ఓ.ఏ. వినియోగదారులకు సంబంధించి నెలలో ప్రతి బ్లాకుకు చెందిన మార్పులు మరియు దాని పరిణామంగా ఏకీకరించిన సర్దుబాట్లను తేల్చవలెను.

**8. షెడ్యూల్డు వినియోగదారునికి సంబంధించి నిష్క్రమణ స్థానము వద్ద విద్యుత్ పరిష్కారము/ డిమాండు:**

8.1 నిష్క్రమణ స్థానము వద్ద షెడ్యూల్డు ఎనర్జీని ప్రతి బ్లాకుకు వీలింగు కాలపట్టికలో తెలిపిన విధంగా నిష్క్రమణ స్థానం వద్ద షెడ్యూల్డు సామర్థ్యము (కె.డబ్ల్యు) ను గంటలలో బ్లాకు వ్యవధితో గుణించుట ద్వారా లెక్కించవలెను.

8.2 నిష్క్రమణ స్థానము వద్ద షెడ్యూల్డు సామర్థ్యము (కె.డబ్ల్యు) ను బ్లాకు (వ్యవధి) కొరకు పవర్ ఫ్యాక్టరుతో భాగించుట ద్వారా నిష్క్రమణ స్థానము వద్ద షెడ్యూల్డు డిమాండును లెక్కించవలెను. దీని కొరకు పవర్ ఫ్యాక్టరు, నమోదైన కె.డబ్ల్యు.హెచ్.ను కె.వి.ఎ.హెచ్. తో భాగించగా వచ్చిన దానితో సమానముగా ఉండవలెను.

8.3 ఓ.ఏ. ఉత్పాదకుని నుండి ప్రతి బ్లాకు కొరకు షెడ్యూల్డు వినియోగదారుని యొక్క షెడ్యూల్డు ఎనర్జీని (వినియోగదారుడు ఒకరి కంటే ఎక్కువ ఉత్పాదకుల నుండి ఎనర్జీని వినియోగించుకొంటున్న సందర్భంలో, అట్టి ఉత్పాదకుల ఉత్తరువులో వినియోగదారుడు తెలియపరచినట్లయితే, ఆ విధముగా) నమోదైన ఎనర్జీ నుండి మొదటి చార్జిగా మినహాయించవలెను. మిగిలిన ఎనర్జీని డిస్కమ్ సరఫరా చేసినట్లుగా భావించవలెను మరియు డిస్కమ్‌తో ఉన్న సరఫరా ఒప్పందము యొక్క షరతుల ప్రకారం చెల్లింపుచేయవలెను:

అయితే, ప్రవేశ స్థానము వద్ద ఒక బ్లాకు సమయములో ప్రవేశింపజేస్తున్న షెడ్యూల్డు సామర్థ్యము మరియు వాస్తవ సామర్థ్యముల మధ్య మార్పు ఉన్నప్పుడు, షెడ్యూల్డు వినియోగదారునికి కేటాయించిన సామర్థ్యములో ఉన్న ఏదేని తగ్గుదలను, డిస్కమ్ నుండి షెడ్యూల్డు వినియోగదారుడు పొందినట్లుగా భావించవలెను. అట్టి తగ్గుదలకు సమానమైన ఎనర్జీకి, సాధారణముగా షెడ్యూల్డు వినియోగదారుని తరగతికి చెందిన అదే వినియోగదారుకు డిస్కమ్‌తో వర్తించు ఎనర్జీ ట్యారిఫ్ ప్రకారం ఆ వినియోగదారుడు చెల్లింపు చేయవలెను.

8.4 నిష్క్రమణ స్థానము వద్ద షెడ్యూల్డు డిమాండును లేక ఒక బ్లాకు సమయంలో విడుదల స్థానము వద్ద ప్రతి ఓ.ఏ. ఉత్పాదకుని నుండి వినియోగదారునికి లభించే వాస్తవ డిమాండును, ఇందులో ఏది తక్కువ అయితే దానిని, (వినియోగదారుడు ఒకరి కంటే ఎక్కువ ఉత్పాదకుల నుండి ఎనర్జీని పొందుతున్న సందర్భంలో, రోజు వారీ షెడ్యూలును ఖరారు చేయునప్పుడు ఎస్.ఎల్.డి.సి. ఖరారు చేసిన విధంగా అట్టి ఉత్పాదకుల ఉత్తరువులో) నమోదైన డిమాండు నుండి మినహాయించవలెను. ప్రతి బ్లాకు వ్యవధికి మిగిలిన డిమాండును డిస్కమ్ నుండి వినియోగించుకొన్నట్లుగా భావించి డిస్కమ్‌తో ఉన్న సరఫరా ఒప్పందపు షరతుల ప్రకారం చెల్లించవలెను.

***"8.5 జి.ఓ.ఎమ్.ఎస్.నం.8, తేదీ 12.02.2015 ద్వారా జారీ అయిన ఆంధ్రప్రదేశ్ సౌర విద్యుత్ విధానము, 2015 లో తెలిపినట్టి సౌర విద్యుత్ ప్రోజెక్టుల నుండి విద్యుత్తును పొందుచున్న షెడ్యూల్డు వినియోగదారులు అట్టి ప్రోజెక్టులు ఏర్పాటైన తేదీ నుండి 5 సంవత్సరముల వరకూ డిస్కమ్‌తో ఉన్న ఒప్పందపు డిమాండులో తగ్గింపును వినియోగించుకొనుటకు హక్కు కలిగి యుందురు. ఒప్పందపు డిమాండులో తగ్గింపును, బిల్లింగు నెలలో గంటల వారీ బ్లాకు వ్యవధులలోని సగటు సౌర విద్యుత్ వినియోగము ఆధారంగా లెక్కించవలెను, అనగా, బిల్లింగు నెలలో మొత్తము సౌర విద్యుత్ వినియోగము (కె.వి.ఏ.హెచ్.) ను ఆ నెలలోని గంటల సంఖ్యతో భాగించవలెను."

9. **ఓ.ఏ. వినియోగదారులకు సంబంధించి నిష్క్రమణ స్థానము వద్ద ఎనర్జీ పరిష్కారము (సర్దుబాటు):**

9.1 ఓపెన్ యాక్సెస్ వినియోగదారునికి చెందిన నిష్క్రమణ స్థానము వద్ద షెడ్యూల్డు ఎనర్జీని, ఖండము 8.1 లో తెలిపినట్లుగా ప్రతి బ్లాకు వ్యవధికి విడుదల స్థానము వద్ద ఓ.ఏ. ఉత్పాదకుని నుండి పొందుతున్న షెడ్యూల్డు సామర్థ్యముతో లెక్కించవలెను.

9.2 ఓపెన్ యాక్సెస్ వినియోగదారుడు ఒకరి కంటే ఎక్కువ ఓపెన్ యాక్సెస్ ఉత్పాదకుల నుండి సరఫరాను పొందుతున్న సందర్భంలో, నమోదైన మొత్తము ఎనర్జీ మరియు డిమాండును, రోజు వారీ షెడ్యూలును ఖరారు చేయునప్పుడు ఎస్.ఎల్.డి.సి. ఖరారు

చేసిన విధంగా ఉత్పాదకుల ఉత్తరువులోని సంబంధిత ఓపెన్ యాక్సెస్ ఉత్పాదకుల నుండి వినియోగించుకొన్నట్లుగా భావించవలెను.

9.3 షెడ్యూల్డు ఎనర్జీ ప్రకారం ఒక బ్లాకు వ్యవధికి నిష్క్రమణ స్థానము వద్ద నమోదైన అధిక ఎనర్జీ లేక నిష్క్రమణ స్థానము వద్ద అందుబాటులో ఉన్న వాస్తవ ఎనర్జీ. ఇందులో ఏది తక్కువ అయితే దానిని, డిస్కమ్ నుండి అనుమతిదారునితో ఓపెన్ యాక్సెస్ సామర్థ్యము కొరకు ఒప్పందము కుదుర్చుకొన్న ఉత్పాదకుడు లేక ఓ.ఏ. వినియోగదారుడు వినియోగించుకొన్నట్లుగా భావించవలెను మరియు ఈ వినియోగము కొరకు, సాధారణముగా ఓ.ఏ. వినియోగదారుని తరగతికి చెందిన అదే వినియోగదారునికి డిస్కమ్‌తో వర్తించు ఎనర్జీ ట్యారిఫ్ ప్రకారం ఓపెన్ యాక్సెస్ ఉత్పాదకుడు/వినియోగదారుడు చెల్లించవలెను. అట్టి అధిక వినియోగము కొరకు, లోపవర్ ఫ్యాక్టరు, ఓల్టేజి సర్–చార్జి మొదలగు వాటికి సంబంధించిన ట్యారిఫ్ ఉత్తరువులో వర్తించే శిక్షా నిబంధనలు వర్తించును. అట్లు వర్తించిన సందర్భములలో సంబంధిత చార్జీలను కూడా ఓ.ఏ. ఉత్పాదకుడు/ఓ.ఏ. వినియోగదారుడు చెల్లించవలెను.

9.4 నిష్క్రమణ స్థానము వద్ద షెడ్యూల్డు డిమాండు లేక ఒక బ్లాకు వ్యవధిలో నిష్క్రమణ స్థానము వద్ద ప్రతి ఓ.ఏ. ఉత్పాదకుని నుండి వినియోగదారునికి అందుబాటులో ఉంచిన వాస్తవ డిమాండు, ఇందులో ఏది తక్కువ అయితే దానిని (వినియోగదారుడు ఒకరి కంటే ఎక్కువ ఉత్పాదకుల నుండి ఎనర్జీని పొందుతున్న సందర్భంలో, రోజు వారీ షెడ్యూలును ఖరారు చేయునప్పుడు ఎస్.ఎల్.డి.సి. ఖరారు చేసిన విధంగా అట్టి ఉత్పాదకుల ఉత్తరువులో) నమోదైన డిమాండు నుండి మినహాయించవలెను. ప్రతి బ్లాకు వ్యవధికి మిగిలిన డిమాండును డిస్కమ్ నుండి వినియోగించుకొన్నట్లుగా భావించి, సాధారణముగా ఓ.ఏ. వినియోగదారుని తరగతికి చెందిన అదే వినియోగదారుకు డిస్కమ్‌తో వర్తించు డిమాండు చార్జీలకు రెట్టింపు చొప్పున చెల్లించవలెను.

## 10. ప్రవేశ స్థానము వద్ద ఓ.ఏ. ఉత్పాదకుల కొరకు పరిష్కారము:

10.1 పతి బ్లాకు వ్యవధి కొరకు ఉత్పాదకుడు తక్కువగా ఉత్పాదన చేసిన కారణంగా షెడ్యూల్డు వినియోగదారుడు అధికముగా తీసుకొన్న ఎనర్జీని మరియు డిమాండును డిస్కమ్ నుండి తీసుకొన్నట్లుగా భావించవలెను. ఆ విధంగా అధికంగా తీసుకొన్న ఎనర్జీ మరియు డిమాండుకు గాను చార్జీలను ఖండము 8.3 కు గల మినహాయింపు ప్రకారం మరియు ఖండము 8.4 ప్రకారం షెడ్యూల్డు వినియోగదారుడు చెల్లించవలెను.

10.2 ప్రతి బ్లాకు వ్యవధి కొరకు ఉత్పాదకుడు తక్కువగా ఉత్పాదన చేసిన కారణంగా

ఓ.ఏ. వినియోగదారుడు అధికముగా తీసుకొన్న ఎనర్జీని మరియు డిమాండును ఉత్పాదకుడు (లేక ఓపెన్ యాక్సెస్ కొరకు ఒప్పందము కుదుర్చుకొన్న ఓపెన్ యాక్సెస్ వినియోగదారుడు)

తీసుకొన్నట్లుగా భావించవలెను. దీని కొరకు ఉత్పాదకుడ/వినియోగదారుడు, సాధారణంగా అట్టి ఓ.ఏ. వినియోగదారుడు చెందిన అదే వినియోగదారుని తరగతికి వర్తించే సాధారణ ఎనర్జీ ట్యారిఫ్ మరియు రెట్టింపు డిమాండు చార్జీల ప్రకారం చెల్లించవలెను.

10.3 షెడ్యూల్డు వినియోగదారులు మరియు/లేక ఓ.ఏ. వినియోగదారులు తక్కువగా తీసుకొనుటవలన ఉత్పాదకుని పైన మరియు నిష్క్రమణ స్థానము ఉన్న సరఫరా ప్రాంతమునకు చెందిన డిస్కమ్ పైన ప్రభావము ఉండును. నిష్క్రమణ స్థానము వద్ద అట్టి తక్కువ వినియోగమును, ఉత్పాదకుడు డిస్కమ్ (ల) పొరపాటుగా సరఫరా చేసిన ఎనర్జీగా భావించవలెను. దీని కొరకు డిస్కమ్ చెల్లింపు చేయనవసరంలేదు:

** (అయితే, అట్టి ఎనర్జీ పవన, సౌర మరియు మిని-హైడల్ ఉత్పాదకుల నుండి సరఫరా చేయబడిన యెడల, అట్లు తక్కువగా తీసుకొనుటను ఖండము 2 (సి) (2) ప్రకారం బ్యాంకింగులోనికి ఇన్ పుట్‌గా భావించవలెను.)

10.4 ప్రవేశ స్థానము వద్ద ఓ.ఏ. ఉత్పాదకుడు షెడ్యూల్డు సామర్థ్యమున కంటే మించి ప్రవేశపెట్టిన ఎనర్జీని లెక్కలోనికి తీసుకొనరాదు. అట్టి సందర్భములలో నిష్క్రమణ స్థానము వద్ద కేవలము షెడ్యూల్డు సామర్థ్యమును మాత్రమే షెడ్యూల్డు వినియోగదారునికి లేక సందర్భానుసారముగా ఓ.ఏ. వినియోగదారునికి ఉత్పాదకుడు సరఫరా చేసినట్లుగా లెక్కలోనికి తీసుకొనవలెను.

*10.5 పవన, మిని-హైడల్ మరియు సౌర విద్యుత్ ఓ.ఏ. ఉత్పాదకుల విషయంలో, నెలలో వాస్తవ ఉత్పాదనను షెడ్యూల్డు ఎనర్జీగా భావించవలెను. ఓ.ఏ. ఉత్పాదకుల నుండి సరఫరా పొందుతున్న షెడ్యూల్డు/ఓ.ఏ. వినియోగదారులకు సంబంధించిన పరిష్కారము నిమిత్తము, నెలలోని వాస్తవ ఉత్పాదనను, ఆ నెల యొక్క ప్రతి బ్లాకు వ్యవధికి పంచవలెను మరియు మార్పులను తదనుసారంగా లెక్కించవలెను.

11. **సర్-చార్జి మరియు అదనపు సర్-చార్జి విధింపు:**

ప్రతి ఓపెన్ యాక్సెస్ ఉత్పాదకుడు, షెడ్యూల్డు వినియోగదారుడు మరియు ఓ.ఏ. వినియోగదారుడు, ముందు ఖండములలో తెలిపిన ట్యారిఫ్ మరియు ఇతర చార్జీలకు అదనంగా, వారికి వర్తించిన సందర్భంలో ఓపెన్ యాక్సెస్ నిబంధనల ప్రకారం సర్-చార్జీని చెల్లించవలసి యుండును. అదే విధంగా చట్టము యొక్క 42 (4)వ పరిచ్ఛేధము క్రింద వర్తించు అదనపు సర్-చార్జీని కూడా చెల్లించవలసి యుండును.

12. **బ్యాంకింగు:**

*12.1 పవన, మిని-హైడల్ మరియు సౌర విద్యుత్తు ఉత్పాదకులు తప్ప, ఇతర ఉత్పాదకులు వారు ఉత్పాదన చేసిన విద్యుత్తుకు సంబంధించి బ్యాంకింగు సౌకర్యమునకు అనుమతించబడరు:

అయితే, వీలింగు సౌకర్యమును వినియోగించుకొనుచున్న ప్రస్తుత వాడకందారులు, ఈ నిబంధన అమలులోనికి వచ్చు తేదీ నాటికి ఉన్న ఒప్పందముల ప్రకారం అప్పటికే బ్యాంకింగు చేసిన ఎనర్జీని, ఆ సౌకర్యమును వినియోగించుకొనుటకు మిగిలియున్న వ్యవధి ముగిసే వరకూ వీలింగు కొరకు అనుమతించవలెను.

అంతేకాక, గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానము మరియు/లేక గౌరవనీయ సర్వోన్నత న్యాయస్థానములలో అప్పీళ్ళు నిలిచి ఉన్న కేసులకు చెందిన ఉత్పత్తిదారుల విషయంలో ఈ నిబంధన, ఉన్నత న్యాయస్థానము మరియు/లేక సందర్భానుసారముగా సర్వోన్నత న్యాయస్థానము యొక్క తుది తీర్పుకు లోబడి వర్తించును.

*12.2 పవన, మిని-హైడల్ మరియు సౌర విద్యుత్ ఉత్పాదకులకు అనుబంధము-3 లో నిర్దేశించిన షరతులకు లోబడి బ్యాంకింగు సౌకర్యము ఉండును.

13. **వివాద పరిష్కారము:**

వివాదములు మరియు ఫిర్యాదులన్నింటినీ పరిష్కారము కొరకు ఎస్.ఎల్.డి.సి. కి పంపవలెను. ఎస్.ఎల్.డి.సి. సంబంధిత కక్షిదారులకు వారి వాదనను తెలుపుకొనుటకు అవకాశమునీయకుండా వివాదమును పరిష్కరించరాదు. ఎస్.ఎల్.డి.సి. యొక్క నిర్ణయములకు కక్షిదారులందరూ బద్ధులై యుండవలెను.

14. **ఉత్తరువులు మరియు ఆచరణీయ ఆదేశములను జారీ చేయుట:**

చట్టము యొక్క మరియు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్కరణ చట్టము, 1998 యొక్క నిబంధనలకు మరియు ఈ నిబంధనకూ లోబడి, మండలి, ఎప్పటికప్పుడు, ఈ నిబంధనను అమలుపరచుటకు సంబంధించి, అనుసరించవలసిన కార్య విధానమునకు మరియు ఈ నిబంధన ద్వారా నిర్దేశించుటకూ లేక ఆదేశించుటకూ మండలికి అధికారమీయబడిన ఇతర విషయములకు సంబంధించి ఉత్తరువులను మరియు ఆచరణీయ ఆదేశములను జారీ చేయవచ్చును.

15. **ఇబ్బందులను తొలగించుటకు అధికారము:**

ఈ నిబంధనను అమలుపరచుటలో ఏదేని ఇబ్బంది ఏర్పడిన యెడల, ఆ ఇబ్బందిని తొలగించు నిమిత్తము చట్టము యొక్క నిబంధనలకు విరుద్ధముగా కాకుండా, అవసరము లేక ఉపయోగకరమని మండలి భావించిన తగిన చర్య తీసుకొనుటకుగాను, ఓపెన్ యాక్సెస్ ఉత్పాదకులకు, షెడ్యూల్డు వినియోగదారులకు, ఓ.ఏ. వినియోగదారులకు, ప్రసారణ

అనుమతిదారు (ల) కు, పంపిణీ అనుమతిదారు (ల) కు, మొదలగువారికి మండలి, సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా సముచితమైన ఆదేశములను ఈయవచ్చును.

16. **మినహాయింపు:**

ఈ నిబంధనలోనున్నదేదియూ, వినియోగదారుల రక్షణ చట్టము, 1986 (1986 లో 68వ చట్టము) తో సహా ఆ సమయములో అమలునందున్న ఇతర శాసనము క్రింద వినియోగదారునికి ఉన్న హక్కులకు మరియు విశేష హక్కులకు భంగము కలిగించదు.

17. **సవరించుటకు అధికారము:**

మండలి, ఆయా సమయముల యందు ఈ నిబంధనను తగు విధముగా సవరించవచ్చును.

(మండలి ఉత్తరువు మేరకు జారీచేయబడినది)

ఎస్. సూర్యప్రకాశరావు
మండలి కార్యదర్శి

**గమనిక:** నిబంధన యొక్క ఈ తెలుగు అనువాదము ప్రజా సౌకర్యం నిమిత్తం చేసిన తెలుగు అనువాదము మాత్రమే. అధికారిక పాఠం కాదు.

* (సవరణ నిబంధన 1/2013 ద్వారా సవరించబడినది)
** (సవరణ నిబంధన 2/2014 ద్వారా సవరించబడినది)
*** (సవరణ నిబంధన 2/2016 ద్వారా సవరించబడినది)

## అనుబంధము-1 (ఏ)

### రోజులో ప్రతి 15 నిమిషముల వ్యవధికి రోజువారీ వీలింగు షెడ్యూలు స్వరూపము

తేది: రోజుకు ప్రకటించిన సామర్థ్యం

ఉత్పాదకుని పేరు:

| వ్యవధి | అందుబాటులోని సామర్థ్యం |
|---|---|
| | |

ఉత్పాదక కేంద్రము చిరునామా:

ప్రవేశ స్థానములో ఓల్టేజి:

| **డిస్కమ్** | **వినియోగదారుని పేరు** | **నిష్క్రమణ స్థానంలో ఓల్టేజి స్థాయి** | **సమయ వ్యవధులు** | **ప్రవేశ స్థానము వద్ద కేటాయించిన సామర్థ్యం కె.డబ్ల్యు** | **నిష్క్రమణ స్థానము వద్ద నికర సామర్థ్యం కె.డబ్ల్యు** |
|---|---|---|---|---|---|
| | | | | | |

అందించవలసిన ఇతర సమాచారము: ఓ.ఏ. ఉత్పాదకుడు/షెడ్యూల్డు వినియోగదారుడు/
ఓ.ఏ. వినియోగదారుని సంతకము

గమనిక: ప్రతి నిష్క్రమణ స్థానము వద్ద నికర సామర్థ్యమును లెక్కించుట కొరకు ఉదాహరణ అనుబంధము-1 (బి) లో ఈయబడినది. పరిష్కారము కొరకు ఉదాహరణలు అనుబంధము-2 లో ఈయబడినవి.

## అనుబంధము-1 (బి)

## నిష్క్రమణ స్థానము వద్ద నికర సామర్థ్యమును లెక్కించుట

తేది: రోజుకు వెల్లడించిన సామర్థ్యము

ఉత్పాదకుని పేరు:

| వ్యవధి | అందుబాటులోని సామర్థ్యం |
|---|---|
| | |

ప్రవేశ స్థానములో ఓల్టేజి: 132 కెవి

| డిస్కమ్ | వినియోగదారుని పేరు | నిష్క్రమణ స్థానంలో ఓల్టేజి స్థాయి | సమయ వ్యవధులు | ప్రవేశ స్థానము వద్ద కేటాయించిన సామర్థ్యము కె.డబ్ల్యు | నిష్క్రమణ స్థానము వద్ద నికర సామర్థ్యము కె.డబ్ల్యు |
|---|---|---|---|---|---|
| ఎస్‌పిడిసిఎల్ | 1. షెడ్యూల్డు కన్స్యూమర్ | 11 కె.వి | 1 టు 96 | 1,000 | 830.80 |
| | 2. షెడ్యూల్డు కన్స్యూమర్ | 132 కె.వి | 1 టు 96 | 2,000 | 1900.00 |
| | 3. ఓ.ఏ. కన్స్యూమర్ | 33 కె.వి | 1 టు 96 | 1,000 | 893.40 |
| ఎస్‌పిడిసిఎల్ మొత్తము | | | | | |
| సిపిడిసిఎల్ | 1. షెడ్యూల్డు కన్స్యూమర్ | 11 కె.వి | 1 టు 96 | 1,000 | 827.20 |
| | 2. షెడ్యూల్డు కన్స్యూమర్ | 132 కె.వి | 1 టు 96 | 3,000 | 2776.60 |
| | 3. ఓ.ఏ. కన్స్యూమర్ | 33 కె.వి | 1 టు 96 | 5,000 | 4750.00 |
| సిపిడిసిఎల్ మొత్తము | | | | | |
| ఎన్‌పిడిసిఎల్ | 1. షెడ్యూల్డు కన్స్యూమర్ | 11 కె.వి | 1 టు 96 | 1,000 | 821.00 |
| | 2. ఓ.ఏ. కన్స్యూమర్ | 33 కె.వి | 1 టు 96 | 2,000 | 1778.60 |
| ఎన్‌పిడిసిఎల్ మొత్తము | | | | | |
| ఇపిడిసిఎల్ | 1. షెడ్యూల్డు కన్స్యూమర్ | 11 కె.వి | 1 టు 96 | 1,000 | 818.90 |
| | 2. ఓ.ఏ. కన్స్యూమర్ | 33 కె.వి | 1 టు 96 | 3,000 | 2636.70 |
| ఇపిడిసిఎల్ మొత్తము | | | | | |
| మొత్తము | | | | 20,000 | 17983.20 |

గమనిక: పై పట్టికలో, ఆ.సం.2005-06 కు చేసిన మండలి ట్యారిఫ్ ఉత్తరువు నుండి ఈ క్రింది నష్టాల స్థాయిలను పరిగణనలోనికి తీసుకొనడమైనది. నిష్క్రమణ స్థానము వద్ద నికర సామర్థ్యమును లెక్కించుటకు సంబంధిత సంవత్సరమునకు మండలి ట్యారిఫ్ ఉత్తరువు ప్రకారం సంబంధిత ఆ.సం. లో నష్టాల స్థాయిలను తీసుకొనవలెను.

ప్రసారణ నష్టములు = 5%

నిష్క్రమణ స్థానము వద్ద ఓల్టేజి స్థాయి వరకు పంపిణీ నష్టాలు:

(శాతం)

| ఓల్టేజి | ఎస్‌పిడిసిఎల్ | సిపిడిసిఎల్ | ఎస్‌పిడిసిఎల్ | ఇపిడిసిఎల్ |
|---|---|---|---|---|
| 33 కె.వి | 5.66 | 5.78 | 6.07 | 7.11 |
| 11 కెవి | 11.92 | 12.28 | 12.90 | 13.11 |
| ఎల్‌టి | 20.44 | 20.50 | 23.05 | 21.30 |

నష్టాలను లెక్కించుటకు ఉదాహరణ: ఎస్‌పిడిసిఎల్ ఓపెన్ యాక్సెస్ 3వ వినియోగదారుడు

--> 132 కె.వి + నష్టము 33 కెవి వరకు --> (5+5.66=10.66%) --> 1000 × 10.66/100 = 106.60 కె.డబ్ల్యు

## అనుబంధము-2

### (ఏ) ఉత్పాదకుడు షెడ్యూల్డు సామర్థ్యము వద్ద ఉత్పాదన చేయుచున్నప్పుడు:

(కె.డబ్ల్యు)

| డిస్కమ్ | వినియోగదారుడు | నిష్క్రమణ స్థానం వద్ద షెడ్యూల్డు సామర్థ్యము | నమోదైన వినియోగము | ఉత్పాదకుని లెక్కలో | డిస్కమ్ లెక్కలో | నిష్క్రమణ స్థానము వద్ద మార్పు |
|---|---|---|---|---|---|---|
| | 1. షెడ్యూల్డు కన్స్యూమర్ | 830.80 | 1000 | 830.80 | 169.20 | Nil |
| ఎస్పిడిసిఎల్ | 2. షెడ్యూల్డు కన్స్యూమర్ | 1900.00 | 2000 | 1900.00 | 100.00 | Nil |
| | 3. ఓ.ఏ. కన్స్యూమర్ | 893.40 | 1200 | 893.40 | 306.60 | 306.60 |
| సిపిడిసిఎల్ | 4. షెడ్యూల్డు కన్స్యూమర్ | 827.20 | 600 | 600.00 | 0.00 | (-)227.70 |
| | 5. షెడ్యూల్డు కన్స్యూమర్ | 2676.60 | 3000 | 2676.60 | 323.40 | Nil |
| ఎన్పిడిసిఎల్ | 6. ఓ.ఏ. కన్స్యూమర్ | 4750.00 | 4000 | 4000.00 | 0.00 | (-)750.00 |
| | 7. షెడ్యూల్డు కన్స్యూమర్ | 821.00 | 1100 | 821.00 | 279.00 | Nil |
| ఇపిడిసిఎల్ | 8. ఓ.ఏ. కన్స్యూమర్ | 1778.60 | 1900 | 1778.60 | 121.40 | 121.40 |
| | 9. షెడ్యూల్డు కన్స్యూమర్ | 818.90 | 1200 | 818.90 | 381.10 | Nil |
| | 10. ఓ.ఏ. కన్స్యూమర్ | 2636.70 | 2500 | 2500.00 | 0.00 | (-)163.30 |

**(బి) ఉత్పాదకుడు షెడ్యూల్డు సామర్థ్యము ప్రకారం తక్కువ ఉత్పాదన చేయుచున్నప్పుడు:**

(కె.డబ్ల్యు)

షెడ్యూల్డు సామర్థ్యం =20,000 కెవి, అసలు వాస్తవ సామర్థ్యం = 18,000 కె.వి

| వినియోగదారుడు | ప్రవేశ స్థానము వద్ద షెడ్యూల్డు సామర్థ్యము | విడుదల స్థానము వద్ద షెడ్యూల్డు సామర్థ్యము | ప్రవేశ స్థానము వద్ద అసలు సామర్థ్యము | విడుదల స్థానము వద్ద అసలు సామర్థ్యము | నమోదైన వినియోగము | మార్పు |
|---|---|---|---|---|---|---|
| 1. షెడ్యూల్డు కన్స్యూమర్ | 1000 | 830.80 | 900 | 747.72 | 1000 | 83.08 |
| 2. షెడ్యూల్డు కన్స్యూమర్ | 2000 | 1900.00 | 1800 | 1710.00 | 2000 | 190.00 |
| 3. ఓ.ఏ. కన్స్యూమర్ | 1000 | 893.40 | 900 | 804.06 | 1200 | 395.94 |
| 4. షెడ్యూల్డు కన్స్యూమర్ | 1000 | 827.20 | 900 | 744.48 | 600 | (–)144.48 |
| 5. షెడ్యూల్డు కన్స్యూమర్ | 3000 | 2676.60 | 2700 | 2408.94 | 3000 | 267.66 |
| 6. ఓ.ఏ. కన్స్యూమర్ | 5000 | 4750.00 | 4500 | 4275.00 | 4000 | (–)275.00 |
| 7. షెడ్యూల్డు కన్స్యూమర్ | 1000 | 821.00 | 900 | 738.90 | 1100 | 82.10 |
| 8. ఓ.ఏ. కన్స్యూమర్ | 2000 | 1778.60 | 1800 | 1600.74 | 1900 | 299.26 |
| 9. షెడ్యూల్డు కన్స్యూమర్ | 1000 | 818.90 | 900 | 737.01 | 1200 | 81.89 |
| 10. ఓ.ఏ. కన్స్యూమర్ | 3000 | 2636.70 | 2700 | 2373.03 | 2500 | 126.97 |

## ***అనుబంధము-3

## పవన/సౌర/మిని-హైడల్ విద్యుత్తు ఉత్పాదకుల కొరకు అనుమతించబడిన బ్యాంకింగు సౌకర్యమునకు సంబంధించిన నిబంధనలు, షరతులు:

1. సంవత్సరంలో 12 నెలలలోనూ బ్యాంకింగు అనుమతించబడును.

2. జి.ఓ.ఎమ్.ఎస్.నం.8, తేదీ 12.02.2015 మరియు జి.ఓ.ఎమ్.ఎస్.నం.9, తేదీ 13.02.2015 లలో తెలిపినట్టి సౌర మరియు పవన విద్యుత్ ప్రోజెక్టుల నుండి గ్రిడ్‌కు పంపిన విద్యుత్తును, ప్రోజెక్టు వాణిజ్య నిర్వహణ ప్రారంభమైన తేదీ నుండి భావించబడు "బ్యాంకు" విద్యుత్తుగా పరిగణించవలెను.

3. విద్యుత్తును పొందుట ఈ క్రింది షరతులకు లోబడి యుండును:

   (ఏ) బ్యాంకింగు సంవత్సరము ఏప్రియల్ 1వ తేదీ నుండి తదుపరి సంవత్సరము మార్చి 31 వరకు ఉండును (అనగా, ఆర్థిక సంవత్సరము).

   (బి) బ్యాంకింగు చార్జీలు వస్తు రూపంలో, విడుదల స్థానం వద్ద విడుదలైన ఎనర్జీపై 2% ఉండును.

   (సి) ఆర్థిక సంవత్సరంలో ఏప్రియల్ 1వ తేదీ నుండి జూన్ 30వ తేదీ వరకు మరియు ఫిబ్రవరి 1వ తేదీ నుండి మార్చి 31వ తేదీ వరకు ఎనర్జీ బ్యాంకు నుండి ఎనర్జీని తీసుకొనుటకు అనుమతించబడదు. సంబంధిత రిటైలు సరఫరా ఉత్తరువులో నిర్ణీత పరచినట్లుగా రద్దీ సమయంలో వర్తించే టి.ఓ.డి. (రోజులోని ముఖ్య సమయం) లో కూడా ఎనర్జీ బ్యాంకు నుండి ఎనర్జీని తీసుకొనుటకు సంవత్సరమంతా అనుమతించబడదు.

   (డి) ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఏప్రియల్ 1వ తేదీ నుండి జనవరి 31వ తేదీ మధ్య బ్యాంకులో ఉంచి, జనవరి 31వ తేదీ నాటికి వినియోగించుకొనకుండా మిగిలిపోయిన ఎనర్జీని, వీలింగు షెడ్యూలు (కాలపట్టిక) ప్రకారం డిస్కమ్‌లు కొనుగోలు చేయవలెను. ప్రతి ఆర్థిక సంవత్సరంలోనూ, ఫిబ్రవరి మరియు మార్చి నెలలలో బ్యాంకులో ఉంచిన ఎనర్జీని తదుపరి ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు ఖాతాకు జమ చేయుటకుగాను, అ సంవత్సరంలో ఏప్రియల్ నెలలో జమచేయవలెను.

   (ఇ) ఉత్పాదకులు, బ్లాకు (వ్యవధి) వారీగా ఎనర్జీని తీసుకొన్న షెడ్యూలును మరియు సంబంధిత ఓపెన్ యాక్సెస్/షెడ్యూల్డు వినియోగదారులకు చేసిన కేటాయింపులను

***మూడవ సవరణ నిబంధన 2/2016 ద్వారా సవరించబడినది

బిల్లింగు సైకిలు ప్రారంభమగుటకు కనీసం పది రోజుల ముందుగా తెలియజేయవలెను.

(ఎఫ్) వినియోగించుకొనకుండా బ్యాంకులో ఉన్న ఎనర్జీ కొరకు డిస్కమ్‌లు చెల్లించవలసిన కొనుగోలు ధర, ఆర్.పి.పి.ఓ./ఆర్.ఇ.సి. నిబంధన (1/2012) క్రింద మండలి నిర్ధారించిన విధంగా ఆ ఆర్థిక సంవత్సరానికి వర్తించే విద్యుత్ కొనుగోలు సర్దుబాటు ధరలో 50 శాతమునకు సమానముగా ఉండవలెను. డిస్కమ్‌లు ప్రతి సంవత్సరం మార్చి 31వ తేదీ లోగా ఉత్పాదకులతో అట్టి కొనుగోలు వ్యవహారములను పరిష్కరించుకొనవలెను:

అయితే, జి.ఓ.ఎమ్.ఎస్.నం.8, తేదీ 12.02.2015 మరియు జి.ఓ.ఎమ్.ఎస్.నం.9, తేదీ 13.02.2015 లలో తెలిపినట్టి సౌర మరియు పవన విద్యుత్ ప్రోజెక్టుల నుండి అట్టి నిర్వహణ కాలంలో వినియోగించుకొనని ఎనర్జీని ఆర్.పి.పి.ఓ./ఆర్.ఇ.సి. నిబంధన (1/2012) క్రింద మండలి నిర్ధారించిన విధంగా ఆ ఆర్థిక సంవత్సరానికి వర్తించే విద్యుత్ కొనుగోలు సర్దుబాటు ధరకు డిస్కమ్‌లు చేసిన భావించబడు కొనుగోలుగా పరిగణించవలెను. డిస్కమ్‌లు అట్టి కొనుగోలు వ్యవహారములను ప్రతి సంవత్సరం మార్చి 31వ తేదీ లోగా ఉత్పాదకులతో పరిష్కరించుకొనవలెను.

------- x -------